

ప్రజాజ్యోతి

భద్రాద్రి కొత్తగూడెం

శనివారం | 25 | మే | 2024 | పేజీలు : 4

గోదావరి నది ఇసుకాసురులకు అక్షయపాత్రలా మారింది. దోచుకున్నోడికి దోచుకున్నంత చందంగా ఇసుక అక్రమార్కుల వ్యాపారం మూడు పువ్వులు ఆరు కాయలుగా విరాజిల్లుతోంది. పెట్టుబడి లేని వ్యాపారం, కాస్త తెలివితేటలు ఉపయోగిస్తే కడుపులో చల్ల కదలకుండా లక్షల సంపాదన వస్తుందని భావించిన కొందరు దళారులు గోదావరి, తాలిపేరు నదుల పై కన్నేశారు. కొందరు ట్రాక్టర్ డ్రైవర్లతో రహస్య ఒప్పందాలు చేసుకొని ఏకంగా ప్రభుత్వ ప్రాజెక్టులకే ఇసుక తోలకాలు జరుపుతున్నారు. ఎవరి వాటాలు వారికి అందుతుండడంతో ఇసుక అక్రమ రవాణా పై ఎవరు స్పందించిన దాఖలాలు లేవు. ■ భద్రాచలం/చర్ల, ప్రజాజ్యోతి

# ఇసుక నిల్వలకు... అనుమతులు..?

- వేల క్యూబిక్ మీటర్ల ఇసుక బిల్లులు ఎక్కడ.!
- దళారుల కోసం ప్రభుత్వ ఆదాయానికి చిల్లు..
- ట్రాక్టర్ కు 300 కమిషన్ ఇవ్వాల్సిందే..
- వాటాలో ఎవరెవరు పాత్రధారులు..





చర్ల మండలంలో కోట్ల నిధులతో నిర్మాణం అవుతున్న ఏకలవ్య పాఠశాలకు ఉపయోగిస్తున్న ఇసుకంత దొడ్డిదారి సరుకేనని, ఆ ఇసుకకు ఎటువంటి బిల్లులు లేవని సమాచారం. కొందరు దళారులు అధికారులను మచ్చిక చేసుకుని ఇసుక దందా నిర్వహిస్తూ లక్షలు కూడబెట్టు కుంటున్నారని మండలంలో విస్తృత చర్చ నడుస్తోంది. ఇసుక దందాకు పెద్దన్న పాత్ర పోషిస్తున్న ఇద్దరు వ్యక్తులు ఎటువంటి పెట్టుబడి లేకుండా ఒక్కో ట్రాక్టర్ నుండి 300 కమిషన్ ఇవ్వాల్సిందిగా హుకుం జారీ చేస్తూ దర్జాగా బ్రతికిస్తున్నారు. నదులలోని ఇసుకనంతా నెలకోసారి వెయ్యి ట్రిప్పుల ఇసుక నిల్వ చేసుకుంటున్నారు. ఈ అక్రమాన్ని ఎవరు ప్రశ్నించకుండా పకడ్బందీ వ్యూహాలు రచిస్తూ అక్రమ సంపాదన వెనకేసుకుంటున్నారు. ప్రభుత్వ ప్రాజెక్టుల నిర్మాణం కోసం ఇసుక సరఫరా అనేది ప్రభుత్వానికి కాంట్రాక్టర్లు పన్ను చెల్లించి నిర్మాణాలు చేపట్టాల్సి ఉంటుంది. కానీ కొందరు అవినీతి అధికారుల వలన ప్రభుత్వానికి అందవలసిన పన్ను కాస్త దళారుల పాలవుతుంది. అంతేకాక తాలిపేరు నది నాసిరకం ఇసుకతో పాఠశాలను నిర్మిస్తున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. ఇంత జరుగుతున్న ఏ ఒక్కరు ఇసుక దందా పై చర్యలు తీసుకున్న వారు లేరు. వార్తా పత్రికల్లో వరుస కథనాలు ప్రచురణ అవుతున్నప్పటికీ విచారణ చేయాలన్న సంగతి కూడా అధికారులు మరిచి నట్టున్నారు. శుక్రవారం స్థానిక తాసిల్దార్ ను వివరణ కోరగా విషయం తెలుసుకున్న ఆయన ఏకలవ్య పాఠశాల వద్దకు వెళ్లి ఇసుకను పరిశీలించి అక్కడి నుండి వెళ్లిపోయారు.

# పది సప్లమెంటరీ పరీక్షలకు పకడ్బందీ ఏర్పాట్లు

## అదనపు కలెక్టర్ వేణుగోపాల్



**భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో, మే 24, ప్రజాజ్యోతి:** పదవ తరగతి సప్లమెంటరీ పరీక్షల నిర్వహణకు పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ వేణుగోపాల్ అధికారులను ఆదేశించారు. పరీక్షల నిర్వహణ పై శుక్రవారం ఐడిఓసి లోని అదనపు కలెక్టర్ ఛాంబర్ లో సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జూన్ 3వ తేదీ నుండి జూన్ 13 వరకు పరీక్షలు జరుగుతాయని, విద్యార్థులకు అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. కొత్తగూడెం జిల్లాలో 6 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు అవుతాయని, నిర్ణీత తేదీల్లో ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12:30 గంటల వరకు పరీక్షలు జరుగుతాయన్నారు. పరీక్ష కేంద్రాల వద్దకు విద్యార్థులు ముందుగానే చేరుకోవాలని ఆయన సూచించారు. పరీక్ష కేంద్రాలలోకి సెల్ ఫోన్ లు,స్మార్ట్ వాచ్ లు తదితర ఎలక్ట్రానిక్ వస్తువులకు అనుమతి లేదని ఆయన తెలిపారు.

పరీక్షా కేంద్రాల వద్ద పటిష్ఠ పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయాలని, 144 సెక్షన్ అమలు చెయ్యాలని,విద్యార్థులకు తాగునీరు అందుబాటు లో వుంచాలని, విద్యుత్ సరఫరాలో అంతరాయం లేకుండా చూడాలని ఆదేశించారు. విద్యార్థులు పరీక్ష కేంద్రాలకు సకాలంలో చేరుకునేలాగా అన్ని రూట్లలో ఆర్టీసీ బస్సులు అందుబాటులో ఉండేలాగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పరీక్షా కేంద్రాల సమీపంలో ఉన్నటువంటి జిరాక్స్ కేంద్రాలను మూసివేయాలని ఆయన ఆదేశించారు. 1612 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కానున్నారని అదనపు కలెక్టర్ చెప్పారు. పరీక్షల నిర్వహణకు చీఫ్ సూపెరడెంట్ ఆఫీసర్లు 06, డిపార్ట్మెంటల్ ఆఫీసర్లు 06, ఇన్విజిలేటర్స్ 83 మరియు ఫ్లైయింగ్ స్క్వార్డ్ బృందాలు 02 నియమించినట్లు తెలిపారు. జిల్లాలో ఏర్పాటు చేసిన పరిక్షా కేంద్రాల వివరాలు జడ్పీఎస్ఎస్ ఆనందఖని ఓల్డ్ కొత్తగూడెం , జిహెచ్ఎస్ ఓల్డ్ కొత్తగూడెం, బూడిదగడ్డ, కొత్తగూడెం ఎయిడెడ్ ఎస్సి. హై స్కూల్, ఇల్లందు. జడ్పీస్ స్కూల్, పాల్వంచ. ప్రకాష్ వాన కాలనీ మణుగూరు, ఎస్ ఎన్ ఎం జడ్ పి హై స్కూల్, కొర్రాజులగుట్ట, భద్రాచలం. జిల్లా కేంద్రంలో విద్యార్థుల సందేహాలను నివృత్తి కొరకు హెల్ప్ లైన్ నెంబర్ ను ఏర్పాటు చేశామని, ఏసీజీఈ ఎస్. మాధవరావు – 8919279238, సెక్షన్ క్లర్క్ – టీజేఎస్వి ప్రసాద్ –9701842606, కే. నవీన్ – 9705547915 ఈ హెల్ప్ లైన్ నెంబర్లను సంప్రదించి తమ యొక్క సందేహాలను నివృత్తి చేసుకోవాలని అదనపు కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ రవీంద్రనాథ్, జిల్లా విద్యాధికారి అధికారి వెంకటేశ్వరాచారి , జిల్లా వైద్య శాఖ అధికారి శిరీష మరియు సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# తీన్మార్ మల్లన్న గెలుపుకై ఎమ్మెల్యే ప్రచారం





**ఇల్లందు, మే 24, ప్రజాజ్యోతి:**

ఈనెల 27న జరగనున్న వరంగల్–నల్గొండ– ఖమ్మం జిల్లాల పట్టభద్రుల శాసనమండలి ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తీన్మార్ మల్లన్నకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అత్యధిక మెజారిటీ తో గెలిపించాలని ఎమ్మెల్యే కోరం కనకయ్య కోరారు. శుక్రవారం ఇల్లందు కోర్టులో జరిగిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రాడ్యుయేట్స్ అయినా న్యాయవాదులు, పలువురు ఉద్యోగులు, ప్రైవేటు సంస్థలలో పని చేసే గ్రాడ్యుయేట్స్ అలోచించి తీన్మార్ మల్లన్నను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఇల్లందు మున్సిపల్ చైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వరరావు, ఇల్లందు బార్ అసోసియేషన్ కమిటీ అధ్యక్షులు అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు భూక్య రవికుమార్ నాయక్, కె. ఉమా మహేశ్వరరావు, కోశాధికారి సిహెచ్ నవీన్ కుమార్, సీనియర్ న్యాయ వాదులు ఎన్. మల్లికార్జున రావు, పి. బాలకృష్ణ, దంతాల. ఆనంద్, సువర్ణపాక. సత్యనారాయణ, కలవల సుధా కర్, ఎస్డి రబ్బాని, కొండ నారాయణ, తాడూరి మహేశ్వరరావు, సుడిగాలి వెంకట నరసయ్య, మాజీ మున్సిపల్ చైర్మన్ యదలపల్లి అనసూయ, మున్సిపల్ వైస్ చైర్మన్ సయ్యద్ జానీ పాషా, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ పులిగళ్ల మాధవ రావు, పట్టణ అధ్యక్షుడు దొడ్డ డానియల్, నాయకులు ఎండి జాఫర్, సీపీఐ జిల్లా నాయకుడు సారయ్య, జూవీ జిల్లా నాయ కుడు ఎస్ఏ నభి, టిడిపి నాయకుడు చంద వత్ రమేష్ బాబు, ఆదివాసి ఉద్యోగుల నేత కబ్బాకుల రవి, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు మడుగు సాంబమూర్తి, చీల్లా శ్రీనివాసరావు, బొల్లా సూర్యం, గందె సదానందం, మారగాని శ్రీనివాస్ గౌడ్, గ్రాడ్యు యేట్స్ పట్టణ కమిటీ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు గుమ్మడి విద్యాసాగర్, ములుగునూరి రమేష్ గౌడ్, ప్రైవేట్ అధ్యాపకుల సంఘం నేత దండ రామచందర్ యాదవ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు పెండ్యాల హరికృష్ణ, పర్రె శ్రీనివాస్, పులిగళ్ల గంగాధర్, బొల్లి రాజు, వరలక్ష్మి, పెండ్యాల రాజు, కమల్ కోరి, రేఖ రవిశంకర్, ఎండి యాకూబ్, శంకర్, మేకల శ్యామ్ మాదిగ పాల్గొన్నారు.

# గిరిప్రసాద్ 27వ వర్ధంతి వేడుకలు

*- ఆయన ఆశయ సాధన కోసం ముందుకు సాగాలి*





**మణుగూరు రూరల్, మే 24, ప్రజాజ్యోతి:**

తెలంగాణ సాయుధ పోరాట యోధుడు సిపిఐ డిప్యూటీ ప్రధానకార్యదర్శి రాజ్యసభ సభ్యులు కామ్రేడ్ నల్లమల్ల గిరిప్రసాద్ 27వ వర్ధంతిని మణుగూరు సిపిఐ పట్టణ మండల పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా నల్లమల గిరి ప్రసాద్ ఫోటోకు సిపిఐ సీనియర్ నాయకులు కామ్రేడ్ ఎస్కే సర్వర్ పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షులు ఆర్ లక్ష్మీనారాయణ, సిపిఐమండల కార్యదర్శి జంగం మోహన్ రావు, పట్టణ కార్యదర్శి దుర్గ్యాల సుధాకర్ లు నివాళులు అర్పించి... మాట్లాడుతూ ఆనాడు పేద ప్రజల కోసం నమ్ముకున్న సిద్ధాంతం కోసం అనేక ఉద్యమాలు పోరాటాలు నిర్వహించి, గిరిజన దళిత, బడుగు ,బలహీన వర్గాల పేద ప్రజల కోసం అహర్నిశలు పాటుపడి ,తెలంగాణ సాయుధ పోరాటం నడిపి తుపాకీ గుండ్లు సైతం తమ ఒంట్లో దిగిన మొక్కవోని ధైర్యంతో తన నమ్ముకున్న సిద్ధాంతం కోసం చివర వరకు పోరాటం కొనసాగించిన మహా గొప్ప వ్యక్తి నల్లమల గిరిప్రసాద్ అని, 1978లో భూ పోరాటాలు కొనసాగించి వేలాదిమంది జైల్లో గడిపి, చివరకు ఆయన అనుకున్న పేదలకు వేలాది ఎకరాలు భూమిని పంచిన చరిత్ర సిపిఐ పార్టీనలమల గిరిప్రసాద్ దేని అన్నారు.. సిపిఐ డిప్యూటీ ప్రధానకార్యదర్శిగా, రాజ్యసభ సభ్యులుగా కొనసాగి పేద ప్రజల కోసం వారి హక్కుల కోసం ,అనేక పోరాటాలు కొనసాగించారు. ఈ కార్యక్రమంలో జక్కుల రాజబాబు అధ్యక్షత వహించగా ఏఐటీయూసీ మణుగూరు మండల అధ్యక్ష కార్యదర్శులు రాయల భిక్షం జి వెంకటేశ్వర్లు కోశాధికారి కొత్తపల్లి సీతారాములు, సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఆర్గనైజింగ్ కార్యదర్శి నాగరాజు, కార్యవర్గ సభ్యులు కన్నెబోయిన ప్రసాద్, శ్రీకాకుళం వీరమల్లు, ఉమర్, బోశెట్టి సంపత్, రాజమౌళి, భీమా తదితరులు పాల్గొని నివాళులర్పించారు.

# కాంగ్రెస్‌లో చేరిన ఎంపీటీసీలు

**ఇల్లందు, మే 24, ప్రజాజ్యోతి:**

మండలంలోని రొంపేడు, మసివాగు ఎంపీటీసీలు ధనసరి శాంత, బోడ సుమలతలు శుక్రవారం ఎమ్మెల్యే కోరం కనకయ్య సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి ఎమ్మెల్యే కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కాంగ్రెస్ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల అమలుకు ఆకర్షితులై కాం గ్రెస్ పార్టీలో చేరుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీలు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# తుపాకీ గుండ్లకు ఎదురొడ్డి నిలిచిన ధీశాలి గిరిప్రసాద్

**- నేటితరం కమ్యూనిస్టులకు గిరిప్రసాద్ ఆదర్శం**

**- సీపీఐ భద్రాద్రి జిల్లా కార్యదర్శి ఎస్ కే సాబీర్ పాషా**




**కొత్తగూడెం, మే24, ప్రజాజ్యోతి:**

కార్మిక, కర్షక, పేద ప్రజల హక్కులకోసం నిరంతరం పోరాడిన నల్లమల గిరిప్రసాద్ ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా మిగిలిపోయాడని, భూపోరాటాలకు నాయకత్వం వహించి లక్షలాది ఎకరాలను పేదలకు పంచిన ఘనతగిరిప్రసాదుకు దక్కుతుందని సిపిఐ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి కార్యదర్శి ఎస్ కె.సాబీర్ పాషా అన్నారు. తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట యోధుడు, సిపిఐ మాజీ జాతీయ ఉప ప్రధాన కార్యదర్శి, మాజీ రాజ్యసభ సభ్యులు నల్లమల గిరిప్రసాద్ 27వ వర్ధంతి శుక్రవారం శేషగిరిభవన్లో ఘనంగా నిర్వహించారు. తొలుత గిరిప్రసాద్ చిత్రపఠానికి పూలమాలలు నివాళులర్పించారు. ఉమ్మడి ఖమ్మం జిల్లా నుంచి రాజ్యసభ సభ్యుడిగా పనిచేసిన గిరిప్రసాద్ జిల్లా అభివృద్ధికి, పేదల సంక్షేమంకోసం నిరంతరం కృషి చేయాడన్నారు. కమ్యూనిస్టు ఉద్యమాలను నడిపించడంలో కీలకపాత్ర పోషించిన గిరిప్రసాద్ లేని లోటును పరిపూర్త చేయాల్సిన భాద్యత అందరిపై ఉందన్నారు. ఆయన చూపిన పోరాట మార్గంలో పయనిస్తూ నమ్మిన సిద్ధాంతాలను నెరవేర్చినప్పుడే నిజమైన నివాళి అర్పించిన వాళ్లమవుతామని అన్నారు. కార్యక్రమంలో సిపిఐ, ప్రజాసంఘాల నాయకులు వట్టికొండ మల్లికార్జున్ రావు, జి వీరాస్వామి, కంచర్ల జమలయ్య, జక్కుల రాములు, భూక్యా శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# వైస్ ఎంపీపీగా మండల రామ్ మహేష్

**- 11 మంది ఎంపీటీసీలు మద్దతు**

**- 16 మందికి గాను 11 మంది హాజరు**









**ఇల్లందు, మే 24, ప్రజాజ్యోతి:**

ఇల్లందు మండల వైస్ యంపిపిగా ఇందిరానగర్ యంపిటిసి మండల రామ్ మహేష్ ఎన్నికయ్యారు. శుక్రవారం జిల్లా అధికారుల ఆదేశాల మేరకు ఎన్నికల అధికారి రామకృష్ణ వైస్ యంపిపి ఎన్నికను నిర్వహించారు. మొదట వైస్ యంపిపి కోసం నామినేషన్ల ప్రక్రియ చేపట్టారు. కాగా మండలంలో 16 మంది యంపిటిసిలకు గాను 11 మంది హాజరయ్యారు. బాలాజీనగర్, సుభాష్ నగర్, పోలారం, కొమరారం యంపిటీసిలు దాస్యం ప్రమోద్ కుమార్, శీలం ఉమా, వీసాల పాపమ్మ, అజ్మీర బిచ్చా లు గైర్హాజర్ అయ్యారు. రేపల్లెవాడ యంపిటిసి మోకాళ్ళ జయమ్మ గత కొన్ని నెలల క్రితమే అనర్హత కావడం జరిగింది. దింతో కోరం పూర్తి కావడంతో ఎన్నికను అధికారులు నిర్వహించారు. కేవలం ఒక్కరే వైస్ యంపిపికి నామినేషన్ వేయడంతో పాటు 11 మంది యంపిటిసిలు మద్దతు తెలుపడంతో మండల రామ్ మహేష్ ఎన్నికయ్యారు. ఎన్నికల అధికారులు వైస్ యంపిపిగా ఎన్నికైన మండల రామ్ మహేష్ తో ప్రమాణం చేయించారు. అనంతరం ఎమ్మెల్యే కోరం కనకయ్య, యంపిటిసిలు, కాంగ్రెస్ నాయకులు మండల రామ్ మహేష్ ను శాలువాలతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరుగకుండా పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు.



# నకిలీ విత్తనాలు విక్రయిస్తే కఠిన చర్యలు

**- జిల్లా వ్యవసాయాధికారి బాబూరావు**





**ములకలపల్లి, మే 24, ప్రజాజ్యోతి:**

మండలంలో ఎవరైనా నకిలీ విత్తనాలు విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా వ్యవసాయాధికారి బాబురావు హెచ్చరించారు. శుక్రవారం స్థానిక వ్యవసాయాధికారి కారుణామయి తో కలిసి మండలంలోని ఎరువులు పురుగు మందుల దుకాణాలను ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఎరువులు, పురుగు మందులు విత్తనాలు, కొనుగోలు, అమ్మకం జరిపేటప్పుడు పాటించవలసిన నియమాలను డీలర్లకు తెలిపారు. అనంతరం రైతులకు అవగాహన కల్పించారు. ప్రభుత్వ అనుమతితో లైసెన్స్ ఉన్న షాపుల నుంచే విత్తనాలు కొనుగోలు చేయాలని, లైసెన్స్ లేని షాపులలో విత్తనాలు కొనుగోలు చేయరాదని సూచించారు. విత్తనాలు కొనుగోలు చేసే సమయంలో తప్పకుండా రసీదు తీసుకోని, సాగు కాలం పూర్తయ్యేంత వరకు విత్తనాల ప్యాకెట్లు, రసీదు జాగ్రత్తగా ఉంచుకోవాలన్నారు. లైసెన్స్ లేకుండా ఎవరైనా నకిలీ విత్తనాలు విక్రయిస్తే తమకు సమాచారం అందించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో టెక్నీకల్ ఏ ఓ సాయి సాయి నారాయణ, ఏఈఓ పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీవి మోసపూరిత మాటలు

**- బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థి రాకేష్ రెడ్డిని ఆశీర్వదించండి**

**- మాజీ ఎమ్మెల్యే మెచ్చా**





**అశ్వారావుపేట, మే 24, ప్రజాజ్యోతి:**

కాంగ్రెస్ పార్టీ అన్ని మోసపూరిత మాటలు చెప్పి ప్రజలను వంచన చేసిందని రానున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో పట్టభద్రులు తమ ఓటు ద్వారా బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థి ఏనుగుల రాకేష్ రెడ్డి ని ఆశీర్వదించి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని అశ్వారావుపేట మాజీ శాసనసభ్యులు మెచ్చా నాగేశ్వరరావు అన్నారు. శుక్రవారం ఆయన నియోజకవర్గ కేంద్రంలోని ప్రధాన రహదారి వెంట ఉన్న దుకాణాలలో పట్టభద్రుల వద్దకు వెళ్లి ఓటును అభ్యర్థించారు. బీఆర్ఎస్ పార్టీ బలపరిచిన ఎమ్మెల్సీ అభ్యర్థి ఏనుగుల రాకేష్ రెడ్డిని గెలిపించుకోవడం ద్వారా ప్రజా గళాన్ని వినిపించినట్లు అవుతుందన్నారు. కాంగ్రెస్ ప్రజలను నమ్మించి మోసం చేసిందని అటువంటి పార్టీకి ఎమ్మెల్సీ ఎన్నికల్లో బుద్ధి చెప్పాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ జల్లిపల్లి శ్రీ రామమూర్తి పార్టీ పట్టణ అధ్యక్షుడు సత్యవరపు సంపూర్ణ చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు సంకా ప్రసాద్ టిఆర్ఎస్ పార్టీ మండల నాయకులు రాజమోహన్ మోహన్ రెడ్డి, తాడేపల్లి రవి, నక్క రాంబాబు, మోటూరి మోహన్, బుచ్చిబాబు, గోవింద్, చరణ్, వెంకన్నబాబు, తదితరులు పాల్గొన్నారు.

## నేడు ఎస్బీఐ ఆధ్వర్యంలో క్రాఫ్ లోన్ మేళా



**ములకలపల్లి, మే 24, ప్రజాజ్యోతి:**

ఎస్బిఐ ములకలపల్లి శాఖ ఆధ్వర్యంలో నేడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో మెగా క్రాప్ లోన్ మేళా నిర్వహించనున్నట్లు ఎస్బిఐ మేనేజర్ రాజేంద్ర నాయక్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ లోన్ మేళాలో మండలపరిధిలోని రైతులకు కొత్త పంట రుణాల మంజూరు, పాత రుణాల రెన్యువల్స్ చేయబడతాయని, రైతులు ఈ సవకాశాన్ని సద్వినియొగం చేసుకోవాలని, కోరారు. మేళా శనివారం 8.30 గం ల నుంచి ప్రారంభం అవుతుందని, మేళా కు వచ్చే రైతులు ఆధార్ కార్డు, బ్యాంకు ఖాతా, పట్టాదారు పాసుపుస్తకం నకలు, రెండు పాస్పోర్ట్ సైజ్ ఫొటోలు వెంట తీసుకుని రావాలని తెలిపారు.

# ఆసరా ఆపేశారు

**- బ్యాంకు మేనేజర్ పై చర్యలు తీసుకోవాలని పోలీస్ స్టేషన్ లో బాధితురాలి ఫిర్యాదు**

**- మేనేజర్ పై చర్యలు తీసుకోవాలి ఆదివాసీ సేన డిమాండ్**





**ములకలపల్లి, మే 24, ప్రజాజ్యోతి:**

ప్రభుత్వం ద్వారా వితంతువులకు అందించే ఆసరా పింఛన్ ను ఇవ్వకుండా ఎపిజివిబి మేనేజర్ నిలిపివేశారని వి.కె రామవరం గ్రామానికి చెందిన సోడి వీర వెంకటమ్మ తెలిపింది. శుక్రవారం ఆమె బ్యాంకు వెళ్ళి తన ఖాతాలో పడిన పింఛను డబ్బులు ఇవ్వాలని బ్యాంకు మేనేజర్ ను కోరగా ఆయన తనపట్ల దురుసుగా ప్రవర్తించారని, కులం పేరుతో దూషించారంటూ, స్థానిక పోలీసులకు , తహసీల్దార్ పుల్లారావు కు పిర్యాదు చేసింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తన భర్త కరోనా సమయంలో చనిపోగా ప్రభుత్వం తనకు గత నాలుగు సంవత్సరాల నుంచి ఆసరా పింఛను మంజూరు చేసి అందిస్తుందని, ఆ పైకం ఎపిజివిబి ములకలపల్లి శాఖ లో పడుతున్నాయని, మూడు సంవత్సరాల పాటు బ్యాంకులో డ్వాక్రా రుణం ఉందని ఇవ్వకుండా నిలిపి వేసి జమచేసుకొని అప్పు తిరిపోయిందని తెలిపారని, మరల రెండు నెలల పాటు ఇచ్చి నాలుగు నెలల నుంచి మరల నిలిపి వేశారని ఆవేదన వ్యక్తం చేసింది. నాలుగు నెలల నుంచి తిరుగుతున్న సరైన సమాధానం చెప్పకుండా జగన్నాధపురం, ములకలపల్లి బ్రాంచులకు తిప్పుతున్నారని, శుక్రవారం బ్యాంకు కు వెళ్లిన తనపై దురుసుగా ప్రవర్తిస్తూ ఎన్నిసార్లు చెప్పాలి బయటకు పొమ్మంటూ దూషించారని ఆరోపించారు. ఈ విషయమై స్థానిక పోలీస్ స్టేషన్, తహసీల్దార్ పుల్లారావు కు పిర్యాదు చేయడం జరిగిందన్నారు. అధికారులు , ప్రజాప్రతినిధులు స్పందించి తనకు ప్రభుత్వం అందించే ఆసరా పింఛను ఇప్పించాలని కోరారు. ఈ విషయమై స్థానిక తహశీల్దార్ పుల్లారావు ను వివరణ కోరగా బ్యాంకు అధికారులతో మాట్లాడి ఆమెకు పింఛను అందే విధంగా చేస్తామని తెలిపారు.

**మేనేజర్ పై చర్యలు తీసుకోవాలి**
**- ఆదివాసీ సేన జిల్లా నాయకుడు సోడి శ్రీను**

అమాయక గిరిజన మహిళలకు ప్రభుత్వం అందించే ఆసరా పింఛను నిలిపి వేసి, బ్యాంకు కు వెళ్లిన మహిళల పట్ల దురుసుగా ప్రవర్తించిన బ్యాంకు మేనేజర్ పై చర్యలు తీసుకోవాలని ఆదివాసీ సేన జిల్లా నాయకుడు సోడి శ్రీను డిమాండ్ చేశారు.

## మానవత్వం చాటుకున్న బాల్య స్నేహితులు



**జూలూరుపాడు, మే 24, ప్రజాజ్యోతి:**

అకాల మరణం చెందిన స్నేహితుని కుటుంబానికి చిన్ననాటి స్నేహితులు అండగా నిలిచారు. మండలంలోని కొత్తూరు గ్రామానికి చెందిన గార్లపాటి నరసింహారావు (35) కొద్ది నెలల క్రితం రోడ్డు ప్రమాదంలో మరణించారు. వృత్తిరీత్యా పెయింటర్ గా జీవనం కొనసాగిస్తూ వచ్చారు తనకు భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రమే అయితే తమతో పాటు చదువుకున్న స్నేహితుడు మరణం పట్ల తోటి స్నేహితులు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. చిన్న వయసులోనే తమని వదిలి వెళ్ళటాన్ని జీర్ణించుకోలేక పోయారు. వివిధ వృత్తి వ్యాపకాలలో ఉన్నవారు కలిసి 25 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని ఆ కుటుంబానికి అందించారు. స్వర్గీయ తన స్నేహితుని కూతురి పేరున ఆ పైకాన్ని డిపాజిట్ చేయాలని సూచించారు. కష్ట కాలంలో సహాయం అందించిన చిన్ననాటి స్నేహితులను గ్రామస్తులు, బంధువులు అభినందించారు. ఈ కార్యక్రమంలో నీలాల నరేష్ నాగరాజు పిన్నుల నరేష్ ఉసికాల భాస్కరరావు, నాగేశ్వరరావు, కాసిమల్ల సురేష్, ఆనందరావు, పద్దం నరేష్, మిర్యాల జగదీష్, హనుమంతరావు, రాయపాటి సతీష్, దుద్దుకురి సురేష్, నున్న నాగేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

## తీన్మార్ మల్లన్న గెలుపు - పట్టభద్రుల జీవితానికి మలుపు



**ఇల్లందు, మే 24, ప్రజాజ్యోతి:**

ఈనెల 27న జరుగునున్న ఖమ్మం- వరంగల్- నల్గొండ పట్టబద్రుల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తీన్మార్ మల్లన్న గెలుపు రాష్ట్రంలోని పట్ట భద్రుల జీవితానికి మలుపు కావడం ఖాయమని ఇల్లందు మున్సిపల్ వైస్ చైర్మన్ సయ్యద్ జానీ పాషా, మున్సిపల్ మాజీ చైర్మన్ యదలపల్లి అనసూయ పేర్కొన్నారు. శుక్రవారం ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో వివిధ ప్రాంతాలలో పర్యటించి పట్టభద్రుల రోడ్డును అభ్యర్థించారు. సందర్భంగా వారు మాట్లాడుతూ శాసనమండలి ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తీన్మార్ మల్లన్న కు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు బోళ్ళ సూర్యం, గందే సదానందం, వరలక్ష్మి, పెండ్యాల హరికృష్ణ, విద్యాసాగర్, చిల్ల శ్రీనివాస్, గిన్నారపు రవిపాల్గొన్నారు.

## తప్పుగా బానావత్ - ఒప్పుగా బానోత్

**బూర్గంపాడు, మే 24, ప్రజాజ్యోతి**

విద్యార్థి బాల్య దశలో కొందరు ఉపాధ్యాయులు విధి విధానాలు వల్ల పిల్లల పేర్లు ఇంటి పేర్లు తప్పుగా పలకడం, రాయడం వలన ఎందరో విద్యార్థులు ఎంతో అవస్థలు పడుతున్న అటువంటి పరిస్థితులు నెలకొంటున్నాయి. ఏజెన్సీలోనైతే ఇటువంటి పరిస్థితులు కోకొల్లాలు, ఎందుకంటే తల్లిదండ్రుల నిరక్షరాస్యత, వెనుకబాటుతనం, వలన ఉపాధ్యాయులు తప్పుగా అనాలోచిత నిర్లక్ష్యం ధోరణి వలన రిజిస్టర్లో రికార్డు షీట్ టీసీలలో మరియు వివిధ సర్టిఫికెట్ లో నమోదు చేసి రాసిన పేర్లను, ఇంటి పేర్లు ను సరి చేసుకోవడం, తెలవక చదువు రాక తల్లిదండ్రులు పసితనం బాల్యం వలన విద్యార్థులు దాదాపు 90 శాతం మంది ఇబ్బందులు పడుతూ కడవరకు కొనసాగుతున్న పరిస్థితి. మండలంలోని అంజనాపురం గ్రామానికి చెందిన బానావత్ రాములు సన్నాఫ్ దూదియా ఎస్ ఏ హిందీ ది అదే పరిస్థితి. వీరి ఇంటిపేరు అసలైతే సరిగా చెప్పాలంటే బానోత్ గా ఉండాలి. ఉపాధ్యాయుల పుణ్యమా అని అది కాస్త రికార్డు సీట్లో టీసీలలో మరియు సర్టిఫికెట్లు తప్పుగా బానావత్ గా నమోదు చేయబడ్డ అలా కొనసాగుతూ వచ్చిన సందర్భం. తల్లిదండ్రులకు చదువు రాదు, బాల్యం వల్ల ఉపాధ్యాయులకు విషయం తెలియలేదు. ఈలోగా గిరిజనుడైన రాములు గిరిజన సంక్షేమ శాఖలో ఐటిడిఏ ద్వారా ఉపాధ్యాయునిగా హిందీ గ్రేడ్ 2 పండిట్ గా 03,03, 2003న నియామకం పొంది నేటి వరకు కొనసాగుతున్న విపత్కర పరిస్థితి.

## తీన్మార్ మల్లన్నను భారీ మెజార్టీతో గెలిపించండి



బూర్గంపహాడ్, మే 24, ప్రజాజ్యోతి

సీపీఐ,కాంగ్రెస్ పార్టీ, మిత్రపక్షాలు బలపరిచిన వరంగల్ ఖమ్మం నల్లగొండ జిల్లా గ్రాడ్యుయేట్స్ ఎమ్మెల్సీ కాంగ్రెస్ అభ్యర్థి తీన్మార్ మల్లన్న విజయాన్ని కాంక్షిస్తూ పినపాక నియోజకవర్గం ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ఆదేశాల మేరకు. శుక్రవారం బూర్గంపాడు మండలం సారపాక పరిధిలో గల ఐటిసి కాలనీలో బూర్గంపాడు మండల అధ్యక్షులు దుగ్గెంపూడి కృష్ణారెడ్డి, సిపిఐ మండల కార్యదర్శి ముప్వ వెంకటేశ్వర్లు లడ్డ భద్రాద్రి జిల్లా మైనార్టీ అధ్యక్షులు మహిముద్ ఖాన్ సిపిఐ జిల్లా నాయకులు పేరాల శ్రీను మాజీ ఉప సర్పంచ్ మరియు కాంగ్రెస్ నాయకులు భూక్యా ప్రవీణ్ ఆధ్వర్యం లో విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. వారు మాట్లాడుతూ రానున్న పట్ట భద్రుల ఎన్నికలలో తీన్మార్ మల్లన్న ను భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు.

## గిరిజన బిడ్డ శరణ్య మృతి పై వెంటనే విచారణ చేపట్టాలి..

- కళాశాల యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలి



మణుగూరు, మే 24, ప్రజాజ్యోతి:

భద్రాద్రి బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు మాజీ శాసనసభ్యులు రేగా కాంతా రావు ఆదేశాల మేరకు మణుగూరు మండలం పార్టీ కార్యాలయంలో యువ జన నాయకులు విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి గిరిజన విద్యార్థి అయినా శరణ్య మారుతి పారామెడికల్ కాలేజీలో అనుమాదాస్పదంగా మృతి చెందడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. మణుగూరు మండల పట్టణ యువ జన అధ్యక్షులు హర్ష నాయుడు మరియు గుర్రం సృజ న్ మాటాడుతూ విద్యార్థి మృతి పై అనేక అనుమానాలు వ్యక్తం చేస్తూ వెంటనే ఉన్నతాధికారులు విచారణ చేపట్టి మృతి గల కారణాలు తెలుసుకొని చట్టపరమైన చర్యలు తీసుకొని అదే విధంగా గిరిజన విద్యార్థి కుటుంబానికి వెంటనే తెలంగాణ ప్రభుత్వం 25 లక్షలు ఆర్థిక సాయం చేయాలని కోరారు. అదేవిధంగా వెంటనే విచారణ చేపట్టకపోతే బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఉద్యమం చేసామని ప్రభుత్వాన్ని మరియు ఉన్నత అధికారులని హెచ్చరిం చారు. ఈ కార్యక్రమంలో యువజన నాయకులు రమేష్, రంజిత్, ముదం గుల వంశీ, సంపత్ , యేషవ్ భరత్ తదితరులు పాల్గొన్నారు.

## తీన్మార్ మల్లన్నకు ఓటు వేసి అత్యధిక మెజార్టీ అందిద్దాం



బూర్గంపహాడ్, మే 24, ప్రజాజ్యోతి:

పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి గెలుపేలక్ష్యంగా మొదటి ప్రాధాన్యత ఓటు ప్రశ్నించే గొంతుక తీన్మార్ మల్లన్న కు వేసి అత్యధిక మెజారిటీ అందించాలని స్థానికంగా ఎన్నికల ప్రచారానికి శ్రీకారంచుట్టిన బూర్గంపహాడ్ కాంగ్రెస్ శ్రేణులు ఈకార్యక్రమంలో. టౌన్ ప్రెసిడెంట్ మందా నాగరాజు ప్రముఖ న్యాయవాది కాంగ్రెస్ సీనియర్ నాయకులు భజన సతీష్ కుమార్ దేగల ధర్మయ్య దుద్దుకూరి రమేష్ చిర్ర నాని చుంద్రు బాలకృష్ణ దుద్దుకూరి రామకృష్ణ గొల్లపూడి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# వర్గ పోరాటాలు నిర్వహించడం ద్వారానే మార్క్సిస్టు ఉద్యమాన్ని నిర్మించాలి

- సీపీఐ ఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ రావు
- భద్రాచలంలో విజయవంతమైన రాజకీయ శిక్షణ తరగతులు



భద్రాచలం, మే 24, ప్రజాజ్యోతి

ఆదివాసి గిరిజన బడుగు బలహీన వర్గాల ప్రజల కోసం తమ ప్రాణాలను తునప్రాయంగా విడిచిపెట్టిన నాయకులను తయారుచేసిన ఘనత ఒక సిపిఐఎం పార్టీకే దక్కుతుందని ఈ గడ్డపై పోరాటాల త్యాగాల చరిత్ర ఎర్రజెండాకే చెందుతుందని సిపిఐఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ రావు స్పష్టం చేశారు. భద్రాచలం పట్టణంలోని పద్మశ్రీ గార్డెన్లో నిర్వహించిన ఒక్కరోజు రాజకీయ శిక్షణ తరగతులకు పోతినేని సుదర్శన్ రావు ముఖ్య అతిథిగా హాజరై కార్యకర్తలకు రాజకీయ క్లాసును బోధించారు. ఈ సందర్భంగా సుదర్శన్ రావు మాట్లాడుతూ భద్రాచలం నియోజకవర్గం లో కూలి పోరాటాలు చేసిన భూ పోరాటాలు చేసిన ఫారెస్ట్ అధికారులను ఎదిరించి నిలిచిన ఒక్క సిపిఎం కార్యకర్తలకు సాధ్యమని అన్నారు. ఈ ప్రాంత అభివృద్ధి కోసం ఎందరో మహనీయులు తమ ప్రాణాలను తున ప్రాయంగా విడిచి పెట్టారని అటువంటి నాయకుల త్యాగాలతో ఈ నేల పునితమైనదని సుదర్శన్ రావు అభిప్రాయపడ్డారు. మూడుసార్లు ఎమ్మెల్యేలుగా గెలిచిన కుంజా బుజ్జి సున్నం రాజయ్యలు ఈ నియోజకవర్గ అభివృద్ధి తప్ప సొంత అభివృద్ధి కోసం ఏనాడు ఆలోచించలేదని రాజకీయ చరిత్రలోనే ఒక్క అవినీతి ఆరోపణ కూడా లేని స్వచ్ఛమైన నీతివంతమైన పాలన అందించిన కుంజా బుజ్జి సున్నం రాజయ్యలు ఈ ప్రాంత ప్రజల మదిలో ఎప్పుడు నిలిచి ఉంటారని అన్నారు. రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న కాలంలో పోలవరం శంకుస్థాపన నుండి సుదీర్ఘకాలం పోరాటాలు నిర్వహించి జైలుకు వెళ్లి లాఠీ దెబ్బలను ఓర్చుకొని తూటాలకు సైతం ఎదురు నిలిచిన పార్టీ కార్యకర్తల త్యాగం ఊరికే పోదని సుదర్శన్ రావు ఆశాభావం వ్యక్తం చేశారు.

ఈ సమాజంలో పేదరికం ఆకలి వేధింపులు ఉన్నంతకాలం ఎర్రజెండాలు ఉంటాయని బడుగు బలహీన వర్గ ప్రజల పక్షాన చిట్టచివరి వరకు నిలిచేది ఎర్రజెండేనని అన్నారు. ఎంతోమంది నాయకుల బలిదానాలు ఎన్నో త్యాగాల తో నిర్మితమైన మార్క్సిస్టు పార్టీలో కొంతమంది నాయకులు బూర్జువ రాజకీయ పార్టీలలోకి వలస వెళ్లినంత మాత్రాన ఎర్రజెండాకు వచ్చిన నష్టమేమీ లేదని నిజాయితీ నిస్వార్థం కలిగిన ఎంతోమంది కార్యకర్తలు జెండా మోయటం సిద్ధంగా ఉన్నారని ధీమా వ్యక్తం చేశారు.

ఈ రాజకీయ శిక్షణ తరగతులకు పార్టీ పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి ప్రిన్సిపాల్ గా వ్యవ హరించగా పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యు లు మచ్చ వెంకటేశ్వర్లు ఖమ్మం జిల్లా కమిటీ సభ్యులు బండారు రమేష్ ప్రసంగించగా ఈ ఈ శిక్షణా తరగతులలో పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు బండారు శరత్ బాబు ఎర్రంశెట్టి వెంకట రామారావు పారెల్లి సంతోష్ కుమార్ నాదెండ్ల లీలావతి పట్టణ కమిటీ సభ్యులు టి సీతాలక్ష్మి చుక్క మాధవ రావు ఎం వి ప్రసాద్ రావు కోరాడ శ్రీనివాస్ వస్తేల జ్యోతి కుంజ శ్రీను జీవన జ్యోతి హెచ్చి ఫిరోజ్ తోపాటు పట్టణ స్థాయి కార్యకర్తలు పాల్గొన్నారు



# మూతపడిన ప్రభుత్వ పాఠశాలలను తెరిపించాలి

- ప్రతి తరగతికి ఒక టీచర్ ను కేటాయించాలి
- టీపీటీఎఫ్ డిమాండ్

భద్రాచలం, మే 24, ప్రజాజ్యోతి:



ప్రతి ఆవాస ప్రాంతంలో పాఠశాలలను ఏర్పాటు చేయాలని, అన్ని మేనేజ్మెంట్లలో పనిచేస్తున్న ఉపాధ్యాయుల బదిలీలు పదోన్నతుల షెడ్యూల్ ను విడుదల చేయాలని, టిఆర్టి నిర్వహించి ఉపాధ్యాయుల నియమకాలు చేపట్టాలని తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ (టి పి టి ఎఫ్) జిల్లా అధ్యక్షులు బి.రాజు ఉపాధ్యక్షులు టి.సత్తిబాబు ఉపాధ్యాయ దర్శిని సంపాదక వర్గ సభ్యులు ఎం.రామాచారి లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. భద్రాచలం డివిజన్లోని జిల్లా కమిటీ సభ్యుల సమావేశంలో వారు మాట్లాడుతూ విద్యాహక్కు చట్టం-2009 ప్రకారం 6 నుండి 14 సంవత్సరాల బాల బాలికలు ఉచిత నిర్బంధ విద్యను ఒకటి నుండి 8వ తరగతి వరకు హక్కుగా పొందవచ్చునని, విద్యా హక్కు చట్టం అనేది బాల బాలికలందరికీ నాణ్యమైన, సమానమైన విద్యను అందించడంతో పాటు పాఠశాలలను అందుబాటులో ఉంచాల్సిన కనీస బాధ్యత ప్రభుత్వాలపై ఉందని సూచించిందాని, కానీ గత దశాబ్దికాలంలో తెలంగాణ రాష్ట్రంలోని అనేక గ్రామపంచాయతీలలో, ఆవాస ప్రాంతాలలో పాఠశాలలు మూతబడి ఉన్నాయని, మూతబడిన అన్ని పాఠశాలలను తెరిపించాలని, పాఠశాలలు అందుబాటులో లేని ఆవాస ప్రాంతాలలో కొత్త పాఠశాలలు ఏర్పాటు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రాథమిక పాఠశాలలో తరగతికి ఒక ఉపాధ్యాయున్ని కేటాయించకపోవడం, ప్రతి తరగతికి ఒక గది లేకపోవడం,ఒకరిద్దరు టీచర్లే ఐదు తరగతులను బోధించే దుస్థితులు ఉండటము, కనీస సౌకర్యాలు కల్పించకపోవడం, ఉద్యోగ విరమణ వల్ల ఖాళీ అయిన స్థానాలను వెంటనే భర్తీ చేయకపోవడం, ఉపాధ్యాయులకు బోధనేతర కార్యక్రమాలు అప్పజెప్పడం తదితర ప్రభుత్వ అస్తవ్యస్త విధానాల ఫలితంగానే సమాజం ప్రభుత్వ బడులకు దూరంగా ఉంటుందని తెలిపారు. గత ప్రభుత్వ విద్యా విధానాల లోపభూయిష్ట ఫలితంగానే బడిఈడు పిల్లలు గ్రామంలో ఉన్నప్పటికీ పాఠశాలలు మూసివేతకు గురయ్యాయని వాపోయారు. ముఖ్యమంత్రి మూసి వేయబడిన పాఠశాలలను తిరిగి తెరిపిస్తామని ప్రకటించడాన్ని ఆహ్వానిస్తున్నామనీ. దానికి తగిన సమాజ ఆమోద కార్యాచరణ రూపొందించాలని, విద్యా విధానాల్లో మార్పు తీసుకురావడానికి తల్లిదండ్రులకు ప్రభుత్వం హామీ పడాలని కోరారు. ప్రతి మండలంలో ప్రజాప్రతినిధులు, అధికారులు ఉపాధ్యాయ సంఘాలు, విద్యాభిమానులతో కమిటీలు ఏర్పాటు చేసి మూసి వేయబడిన పాఠశాలలను తెరిపించడంలో కృషి చేయాలని కోరారు. ప్రతి తరగతికి ఒక టీచర్ ను కేటాయించాలని, అన్ని యాజమాన్యాలలో ఉపాధ్యాయుల బదిలీలు, పదోన్నతుల ప్రక్రియను తక్షణమే ప్రారంభించాలని, ఖాళీగా ఉన్న ఉపాధ్యాయుల స్థానంలో విద్యావాలంటరీలను నియమించాలని, ప్రతి పాఠశాలకు ఒక సర్వీస్ పర్సన్ ను నియమించి పాఠశాలలకు కనీస సౌకర్యాలు కల్పించాలన్నారు. ఇన్చార్జిలతో నిర్వహించబడుతున్న ఎంఈఓ, డిఈఓ తదితర ముఖ్యమైన పర్యవేక్షణ పోస్టులో రెగ్యులర్ పద్ధతిలో పర్యవేక్షణ అధికారులను వెంటనే నియమించాలని, అలాగే ఉపాధ్యాయుల పెండింగ్ బిల్లులను వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## ఫ్రైడే, డ్రైడే కార్యక్రమాన్ని తనిఖీ చేసిన డీఎం అండ్ హెచ్‌వో డాక్టర్ శిరీష

బూర్గంపహాడ్, మే 24, ప్రజాజ్యోతి:



మోరంపల్లిబంజర్ పి హెచ్ సి పరిధిలో గల సోంపల్లి గ్రామాన్ని జిల్లా వైద్య, ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ శీరీష ఆకస్మికంగా సందర్శించి ఫ్రైడే, డ్రైడే కార్యక్రమాన్ని పరిశీలించారు. గ్రామంలో గృహాలను సందర్శించి లార్వా, శానిటేషన్ ను పరిశీలించారు. స్థానిక ఆశా కార్యకర్త, ఏఎన్ఎం బృందాలుగా సందర్శించి ప్రజలకు అవగాహన కల్పించారు. అలాగే స్థానిక వైద్యాధికారి ఎం లక్ష్మీ సాహితిని మండలంలో జ్వరాల తీవ్రతను అడిగి తెలుసుకున్నారు. ర్యాఫీడ్ ఫివర్ సర్వే నిర్వహించి హెల్త్ క్యాంపులు అవసరమైన చోట పెడుతూ ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్యురాలు లక్ష్మీ సాహితీ, ఎస్యూవో బి జీతు, హెచ్ఐవో రవి, హెచ్వి సదాలదేవి, పంచాయితీ కార్యదర్శి వెంకటేష్, ఏఎన్ఎం లక్ష్మీ, ఆశా కార్యకర్త చిట్టెమ్మ పాల్గొన్నారు.